క్లుప్తంగా

త్రినాథ స్వామి మందిరానికి విరాళం


విరాళం అందజేస్తున్న శైలజారెడ్డి

టెక్కలి: మండలంలోని చాకిపల్లి గ్రామంలో ఉన్న త్రినాథ స్వామి మందిరానికి సంత బొమ్మాళి మండలం సీతానగరం గ్రామానికి చెందిన రిక్క శైలజారెడ్డి రూ.12 వేల విరాళాన్ని గురువారం అందజేశారు. ఈ మేరకు నిర్వాహకులు ఆమెను అభినందించారు.

ప్రకృతి వనరులను రక్షించాలి


చైతన్య ర్యాలీ నిర్వహిస్తున్న అటవీశాఖ సిబ్బంది తదితరులు

కవిటి: ప్రకృతి వనరులను రక్షించుకొని భావితరాలకు అందించాలని పలువురు వక్తలు అన్నారు. మండలంలోని కె.కపాసుకుద్దిలో లైఫ్, లైఫర్ సేఫ్ ఎన్విరాన్‌మెంట్ చైతన్య ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పరిశుభ్రమైన గాలి, నీరు, వాతావరణమే కాకుండా సంపూర్ణమైన విద్యుత్, పెట్రోలును పరిరక్షించి భావితరాలకు అందిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ రాఘవయ్య, బీట్ ఆఫీసర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయాల ప్రతిష్ట


మంకినమ్మ ఆలయ ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని నగరంపల్లి పంచాయతీ పరిధి పూండి గల్లిలో మంకినమ్మ ఆలయం, దోకులపాడులోని గంగాధర సేవా సంఘం అధ్వర్యంలో అభయ గణపతి ఆలయాల ప్రతిష్ట మహోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు మంత్రోచ్చరణ నడుమ యజ్ఞ, హోమ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, దువ్వాడ వెంకట కుమార్ చౌదరి, హనుమంతు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలు వినియోగించుకోవాలి


రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఎంపీపీ డాక్టర్ దాస్ తదితరులు

సోంపేట: వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం రాయితీతో ప్రభుత్వం అందజేస్తున్న పచ్చిరొట్ట విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ సూచించారు. మండలంలోని జింకిభద్ర రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి ఆధ్వర్యంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. పచ్చిరొట్ట విత్తనాలు వేసుకోవడం వలన భూసారం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తామాడ పద్మావతి, ఉప సర్పంచ్ సాహుకారి జానీ, వ్యవసాయ సహాయకుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై దృష్టి

- సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, పక్కనే డీఎస్పీ బాలచంద్రారెడ్డి

టెక్కలి: టెక్కలి డివిజన్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి తెలియజేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సీ, ఎస్టీ సంఘాలకు చెందిన ప్రతినిధులు పలు సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అట్రాసిటీ చట్టం మరింత పటిష్టంగా అమలు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు మౌలిక వసతులు కల్పించే విధంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో డీఎస్పీ డి.బాల చంద్రారెడ్డితో పాటు దళిత, గిరిజన సంఘాలకు చెందిన నాయకులు బి.నారాయణరావు, బి.ప్రభాకరరావు, జి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకులు వలంటీర్లు


కాశీబుగ్గ: ప్రశంసా పత్రాలతో వలంటీర్లు


కవిటి: జగతిలో ప్రశంసా పత్రాలతో వలంటీర్లు


కవిటి: బెజ్జిపుట్టుగలో వలంటీర్లను సత్కరించిన దృశ్యం


ఇచ్ఛాపురం రూరల్: వలంటీర్లను సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: నిస్వార్థ సేవకులు వలంటీర్లు అని 17వ వార్డు కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ అన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 17వ వార్డు సచివాలయం పరిధిలో పనిచేస్తున్నటువంటి వలంటీర్లను సత్కరించారు. కార్యక్రమంలో వార్డు అడ్మిన్ లావణ్యకుమార్, ఉద్యోగులు వెంకటేష్, జగదీష్, రోజా, ప్రవంతి, రాజశేఖర్, నాయకులు డొక్కరి రాజారావు, పిన్నింటి ఈశ్వరరావు, రత్నాల అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పలాస: మండలంలో లక్ష్మీపురం సచివాలయం పరిధిలోని గ్రామ వలంటీర్లకు సచివాలయంలో గురువారం వలంటీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ లఖినాన లక్ష్మీ అధ్యక్షతన ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లండ శ్రీధర్, గరుడఖండి సర్పంచ్ బొత్స రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యుడు జి.మోహనరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మందస: గ్రామ వలంటీర్ల సేవలు అభినందనీయమని భైరిసారంగపురం సర్పంచ్ రట్టి సరస్వతి, పితాతొళి సర్పంచ్ చింతాడ సుధ, ఎంపీటీసీ మట్ట లక్ష్మమ్మ అన్నారు. మండలంలోని బీఎస్‌పురం సచివాలయంలో వలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందజేయడంలో వలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ సాప రామారావు, మట్ట షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: మండల కేంద్రంలోని సచివాలయం పరిధిలో 32 మంది వలంటీర్లను సర్పంచ్ జడ్యాడ రమణమ్మ, జేసీఎస్ చైర్మన్ జడ్యాడ జయరాం, ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, సచివాలయ సిబ్బంది నిరంజన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే వారధులు వలంటీర్లు అని 6వ వార్డు కౌన్సిలర్ పరపటి మంజులత అన్నారు. మున్సిపాలిటీలోని తురకవీధి 5, 6, 11 వార్డుల సచివాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు పరపటి కోటిరెడ్డి, కిరణ్‌బెహర, ఎండీ షఫీ పాల్గొన్నారు.

కవిటి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిస్వార్థంగా సకాలంలో ప్రజలకు అందిస్తూ వెలకట్టలేని సేవలందిస్తున్న గ్రామ వలంటీర్లను సత్కరించడం అభినందనీయమని సర్పంచ్‌లు పూడి వరప్రసాద్, ఎస్‌పీ నారాయణస్వామి, దూగాన భద్రాచలం అన్నారు. మండలంలోని జగతి, బెజ్జిపుట్టుగ గ్రామ సచివాలయాల్లో బెజ్జిపుట్టుగ, దూగానపుట్టుగ, జగతి పంచాయతీల గ్రామ వలంటీర్లను సత్కరించారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: గ్రామ వలంటీర్లు సంక్షేమ సారథులని పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా బిర్లంగి గ్రామ సచివాలయంలో వలంటీర్లను సత్కరించారు.


మందస: బీఎస్‌పురంలో వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం


పలాస: వలంటీర్లతో అధికారులు, నాయకులు


నందిగాం: వలంటీర్లను సత్కరిస్తున్న దృశ్యం


ఇచ్ఛాపురం: ప్రశంసా పత్రాలతో వలంటీర్లు

గడప గడపకూ @200


జనంతో కలిసి ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి 200 రోజులు పూర్తైన సందర్భంగా కంచిలి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సంబరాలు గురువారం నిర్వహించారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపట్టారు. ముందుగా స్థానిక రైల్వేస్టేషన్ కూడలిలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ చేతులమీదుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడతున్న పథకాలు వలన లబ్ధిదారులకు చేకూరుతున్న లబ్ధిని గణాంకాలతో వివరించే బోర్డును ప్రదర్శించారు. అక్కడి నుంచి బాణాసంచా కాల్చుతూ, డప్పు వాయిద్యాలతో వేలాది సంఖ్యలో ప్రజలతో కలిసి భారీ ర్యాలీతో కంచిలి–1 గ్రామ సచివాలయానికి నేతలు చేరుకున్నారు. ర్యాలీలో డప్పు వాయిద్యకారులతో కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ కూడా కొద్దిసేపు సరదాగా డప్పు వాయించి అందరినీ ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ), సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సల్లా సుగుణ, ఎంపీపీలు పైల దేవదాస్‌రెడ్డి, నిమ్మన దాస్, బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఏఎంసీ చైర్మన్ బాబూరావు, పీఏసీఎస్ చైర్మన్ గుమ్మిడి రామదాసు, వైస్ ఎంపీపీ పాలిన కామాక్షి తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, పక్కనే జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, సాయిరాజ్ తదితరులు

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నాయకులు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న సాయిరాజ్ తదితరులు

కంచిలి: మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు మునకాల శేషమ్మ, వీరాస్వామి దంపతులు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో గురువారం చేశారు. వీరిని ఎమ్మెల్సీ నర్తు రామారావు, నియోజకవర్గ పార్టీ సమన్వయర్త పిరియా సాయిరాజులు కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో పాల్గొన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 20వ వార్డులో ఈనెల 27వ తేదీన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వార్డు కౌన్సిలర్ అంబటి మాధురి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు హాజరుకానున్నారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరవ్వాలని కోరారు.

నేత్రపర్వంగా కల్యాణోత్సవం


చిన్నకర్రివానిపాలేం కాశీవిశ్వనాథుని కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: మండలంలోని చిన్నకర్రివానిపాలేం కాశీ విశ్వనాథ ఆలయం, ప్రగడపుట్టుగ రామేశ్వర ఆలయాల్లో గురువారం శీతలషష్టి ఉత్సవాల్లో భాగంగా శివపార్వతుల కల్యాణోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. జేష్టశుద్ధ షష్టి పర్వదినాన శివపార్వతులకు శైవ సాంప్రదాయం ప్రకారం కల్యాణం చేయడం ద్వారా సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని భక్తుల నమ్మకం. దీనిలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

భగవతమ్మకు బోనాలు సమర్పణ

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని మండపల్లి పంచాయతీ భవానీపురంలో కొలువైన భగవతమ్మ అమ్మవారికి గురువారం భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని మేళతాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ కాళీకా వేషధారణలు మధ్య ఊరేగించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

గడప గడపలో సంతోషాలు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- కంచిలిలో గడప గడపకూ మన ప్రభుత్వం


లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు

కంచిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ప్రతి గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండల కేంద్రం కంచిలి సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ), సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సల్లా సుగుణ, ఎంపీపీలు పైల దేవదాస్‌రెడ్డి, నిమ్మన దాస్, బోర పుష్ప, ఇచ్ఛాపురం జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఏఎంసీ చైర్మన్ బాబూరావు, పీఏసీఎస్ చైర్మన్ గుమ్మిడి రామదాసు, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, చాట్ల తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు భోజనాలు అందజేత


క్యారేజీ అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 68 మంది నిరుపేద, అనాథ వృద్ధులను గుర్తించిన లయన్స్ క్లబ్ సభ్యులు భోజనాలను గురువారం అందజేశారు. లయన్ తెప్పల మాధవరావు కుమారుడు హరిశంకర్‌నాయుడు, శ్యామల, తీక్షణ, తృష్ణలు క్యారేజీల్లో స్వంతంగా తయారు చేసి భోజనాలు అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నెమలిపురి అప్పారావు, సభ్యులు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి, ఎండుదొర, వెంకట సతీష్, సంజయ్‌కుమార్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం


మృతదేహం నుంచి కంటిపొర సేకరిస్తున్న రెడ్‌క్రాస్ సిబ్బంది

కాశీబుగ్గ: పలాస సత్య సాయి సమితి ఆధ్వర్యంలో 70వ నేత్ర దానం జరిగింది. తూముల కృష్ణవేణి అనే వృద్ధురాలు గురువారం మరణించడంతో కుమారులు వేణు, వెంకరమణలు సత్య సాయి సమితి తరుపున శ్రీకాకుళం రెడ్‌క్రాస్ సొసైటీకి కళ్లు దానం చేశారు. కార్యక్రమంలో సత్య సాయి కన్వీనర్ జగదీష్, పూర్వ కన్వీనర్ శరత్, రామేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సర్వసభ్య సమావేశం


సర్వసభ్య సమావేశం జరుగుతున్న దృశ్యం

మందస: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సజావుగా గురువారం నిర్వహించారు. అయితే సమావేశానికి మత్స్యశాఖ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ఏపీఎస్ ఆర్టీసీ శాఖాధికారులు గైర్హాజరు కావడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవికాలం కావడంతో మంచినీటి సరఫరా సక్రమంగా చేయాలని సభ్యులు కోరగా.. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జి.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు మంచినీరు అందుతోందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు పూర్తి కావస్తున్నాయని, దీంతో పూర్తిస్థాయిలో ఇంటింటికీ తాగునీరు అందుతుందన్నారు. జలవనరులశాఖకు సంబంధించిన సమస్యలపై ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ఏఈ ఎస్వీ శ్రీనివాసరావు చెప్పారు. సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని, లేదంటే రాజీనామా చేస్తానని పిడిమందస ఎంపీటీసీ వాయలపల్లి మాధవరావు అన్నారు. గిరిజన గ్రామాలకు సేవలందిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రాత్రివేళల్లో కూడా సేవలు అందించాలని ఆయా ప్రాంతాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కోరారు. లొహరిబంద పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు సక్రమంగా జరగడం లేదని ఎంపీటీసీ కొరికాన సుమలత ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, డిప్యూటీ తహసీల్దార్ కె.విజయలక్ష్మి, వ్యవసాయాధికారి కె.నాగరాజు, మందస, సిరిపురం, బుడంబో కాలనీ, పీహెచ్‌సీల వైద్యాధికారులు మద్దిల సంపత్‌రావు, పృధ్వీరాజ్, పూర్ణచంద్రరావు, మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు, పశు వైద్యాధికారి కిల్లి ఉమాభారతి, హెచ్‌వో సీహెచ్ శంకర్‌దాసు, ఏఈలు కణితి కృష్ణారావు, గార రామ్మోహనరావు, ఏపీవో బి.వి.హరికృష్ణ, ఏపీఎం జి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

'గిరిజన భూములను రక్షించండి'

మందస:

మండలంలో గిరిజన ప్రాంతాల్లోని భూములను రక్షించాలని రైతు సంఘం, గిరిజన సంఘం నాయకులు పలాస ఆర్డీవో కె.సీతారామమూర్తిని కోరారు. ఈ మేరకు గురువారం ఒక వినతిపత్రాన్ని అందజేశారు. చీపి పంచాయతీ పుట్టూరు ప్రాంతంలో 1984వ సంవత్సరంలో గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం డీ–పట్టాలు అందజేసిందన్నారు. ఈ భూములను ప్రస్తుతం కొంతమంది ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గిరిజనుల భూములు వారికే చెందాలని, ఆక్రమణకు గురవ్వకుండా చర్యలు తీసుకోవాని కోరారు. ఆర్డీవో సీతారామమూర్తి సానుకూలంగా స్పందించారని ఆయా సంఘాల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, గిరిజన సంఘం నాయకులు సవర ధర్మారావు, కె.నవీన్, సుభాష్, బాబురావు, కృష్ణ, గోపీనాథ్, పి.జానకి, ఎన్.బాలయ్య, సీఐటీయూ నాయకుడు ఎన్.గణపతి తదితరులు పాల్గొన్నారు.


ఆర్డీవో సీతారామమూర్తికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం సబ్‌స్టేషన్ లొద్దపుట్టి ఫీడర్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాను శుక్రవారం నిలిపివేయనున్నట్లు ఏఈ గోవిందరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఫీడర్‌లో జరుగుతున్న మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

జలంతరకోట రిజర్వ్ ఫారెస్ట్‌లోకి అలుగు


అలుగును జలంతరకోట రిజర్వ్ ఫారెస్ట్ వద్ద విడిచిపెట్టిన అధికారులు

కవిటి: మండలంలోని ముత్యాలపేటలో బుధవారం లభించిన అలుగును అదే రోజు రాత్రి మందస మండలం జలంతరకోట రిజర్వ్ ఫారెస్ట్‌లోకి ఫారెస్ట్ రేంజర్ మురళీకృష్ణనాయుడు సమక్షంలో విడిచిపెట్టామని కవిటి మండల సెక్షన్ ఆఫీసర్ ఆర్.రాఘవయ్య తెలిపారు. ఆయన బుధవారం కవిటిలో మీడియాకు వివరాలను వెల్లడించారు. అటవీ శాఖ నిబంధనల ప్రకారం అలుగు లభ్యమైన ముత్యాలపేటలో పంచనామాతో పాటు అలుగు విడిచిపెట్టిన జలంతరకోట రిజర్వ్ ఫారెస్ట్ ప్రదేశంలో కూడా స్థానిక సిబ్బంది సమక్షంలో మరోసారి పంచనామా నిర్వహించి అలుగును సురక్షిత స్థానంలో వదిలిపెట్టామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సెక్షన్ ఆఫీసర్ రాఘవయ్య, బీట్ ఆఫీసర్ రవికుమార్ తెలిపారు.

PUBLIC NOTICE

Public are hereby informed that My client Dadla Kavitha W/o Battini Tarakeswararao of Kaijola Village, Palasa Mandal, Srikakulam District is contemplating to grant financial assistance to S.M.T Dadla Kavitha of Kaijola offered the Below Mentioned schedule property inherited from his uncle Battini Appalaswami Kaijola and our Family members Battini Tarakeswararao, Battini Kranti Kumar and Eswari W/o Teppala Krishna Rao Kaijola Vide Family Settlement Deed Dated 02-11-2020 Bearing Document No. 3687/2020. Hence S.M.T. Dadla Kavitha Kaijola informs that the Original Document Mentioned Settlement Deed 02-11-2020 is not available has Misplaced. But assures that the same is not deposited elsewhere. Hence if Anybody has any claims, objections etc. in this regard they shall come forward with in Fifteen days from this date. Failing which it will be deemed that the original document is misplaced and not deposited elsewhere and the transaction is will be proceed with basing on the Certified copy of the said Document site an Extent of 120 s.q. Yards in Sr No.: 311-12 situated at Kaijola Village, Palasa Mandal, Srikakulam District and Bounded on

East: Vacant Site of Battini Mahalaxmi
South: C.C. Road
West: Vacant site of Battini Dasamayya
North: Vacant site of Teppala Appana

Palasa
Dt: 25.05.2023

Sd/- G.Prabhakara Rao,
M.A., B.Ed., B.L
Advocate,
Palasa. Cell: 9440801238